**30.05.2020.**

**అమరావతి**

- **క్యాంప్ కార్యాలయంలో రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించిన సీఎం శ్రీ వైయస్ జగన్**
- **మంత్రులు కె.కన్నబాబు, బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, మోపిదేవి వెంకటరమణ, సీఎస్ నీలం సాహ్నితో పాటు, పలువురు అధికారుల హాజరు.**
- **కంప్యూటర్‌లో బటన్‌నొక్కి ఒకేసారి 10641 రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించిన సీఎం**
- **ఆర్‌బీకేలలో ఉండే కియోస్క్ ను ప్రారంభించిన సీఎం**
- **రైతుల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్– 155251ను ప్రారంభించి, అక్కడి వ్యవసాయ అధికారులతో మాట్లాడిన సీఎం**
- **కర్నూలు జిల్లా ఆదోని మండలం పాండురంగాపురం నుంచి లైవ్.**
- **రైతు భరోసా కేంద్రం ఎలా ఉంటుంది? ఎలా పని చేస్తుంది? అన్న వాటన్నింటినీ లైవ్‌లో ప్రదర్శన.**
- **మార్కెట్ ఇంటలిజెన్స్, పంటల కొనుగోలుకు సంబంధించిన సీఎం–యాప్**
- **(కాంప్రహెన్సివ్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చరల్ ప్రైజెస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్– సీఎం ఏపీపీ) ప్రారంభించిన సీఎం.**
- **అందులో 'ఆల్ ది వెరీ బెస్ట్' అని టైప్ చేసి గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్స్ అందరికీ సందేశం పంపిన సీఎం- ఆ తర్వాత లోగో ఆవిష్కరణ.**

- రైతు భరోసా కేంద్రాల ప్రారంభం, ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రతి రైతు భరోసాకేంద్రంవద్ద లైవ్ ద్వారా చూసిన 5 లక్షలమందికిపైగా రైతులు
- ప్రతి రైతు భరోసాకేంద్రం వవద్ద 50 మంది రైతులు హాజరు. సామాజిక·దూరం పాటించిన రైతులు. ఆ విధంగా దాదాపు 5 లక్షల మంది రైతులను ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి.

**సీఎం శ్రీ వైయస్ జగన్ ప్రసంగంలో ముఖ్యాంశాలు**

- కేవలం ఏడాది కాలంలోనే 90 శాతం వాగ్ధానాల అమలు దిశలో అడుగులు వేశాం.
- మేనిఫెస్టోలో మొత్తం హామీలు 129 అయితే, వాటిలో అమలైనవి 77. డేట్లు ఇచ్చి సిద్ధంగా ఉన్నవి మరో 36. అంటే 90 శాతం వాగ్ధానాలు దాదాపు అమలు. ఇంకా అమలుకు సిద్ధం.
- ఇంకా మిగిలి ఉన్నవి కేవలం 16 హామీలు మాత్రమే. అవి కూడా అమలుకు పరుగులు పెట్టిస్తాను.
- మేనిఫెస్టోలో లేకపోయినా ప్రజల అవసరాల కోసం చేసినవి మరో 40 ఉన్నాయి.
- ఇది తొలి ఏడాది నేను పెడుతున్న సంతకం. రాబోయే రోజుల్లో గ్రామ వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పంపిస్తాం.
- మేనిఫెస్టో, బుక్ ప్రతి ఇంటికి పంపించి, మేము చేశామా లేదా అన్నది మీరే లెక్క చూసుకోండి

- అవ్వాతాతల మీద గుండెల మీద ప్రేమతో.. అక్కా చెల్లెమ్మల మీద మమకారంతో.. రైతుల పట్ల బాధ్యతతో.. అట్టడుగు వర్గాల పట్ల అభిమానంతో.. మీ పిల్లల భవిష్యత్తు పట్ల దూరదృష్టితో.. మీ అందరి ఆరోగ్యం పట్ల శ్రద్ధతో..
- మీరు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించి, ఈ 6 కోట్ల ఆంధ్రప్రదేశ్ సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకున్నానని వైయస్ జగన్ అను నేను.. ఏడాది కాలంగా మీ కుటుంబ సభ్యుడిగా, మీ ముఖ్యమంత్రిగా నేను చేసిన ప్రమాణాన్ని, ఇచ్చిన మాటను తూచ తప్పకుండా అమలు చేస్తున్నాను అని, దైవసాక్షిగా, ప్రజలసాక్షిగా మరోసారి స్పష్టం చేస్తున్నాను
- ఈ ఏడాదిలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు 3,58 కోట్ల మంది
- రూ.40,627 కోట్లు వారి ఖాతాల్లో జమ.
- పెన్షన్ కోసం నెలకు రూ.1500 కోట్లు ఖర్చు. గతంలో రూ.400 కోట్లు మాత్రమే. గతంలో రూ.1000 కాగా ఇప్పుడు రూ.2250.
- ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.686 కోట్ల బకాయిల చెల్లింపు. ఇంకా ఆరోగ్య ఆసరా అని కొత్త పథకం, కార్యక్రమం.
- విద్యాదీవెన, వసతి దీవెన. పిల్లల చదువులకు భరోసా.
- కంటి వెలుగు. నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, లా నేస్తం, గోరుముద్ద, అక్కా చెల్లెమ్మలకు సున్నా వడ్డీ రుణాలు
- గత పాలనకు, ఈ పాలనకు మధ్య తేడా చూడండి
- గతంలో మేనిఫెస్టోలో 650కి పైగా వాగ్దానాలు. పేజీల కొద్దీ ఆ మేనిఫెస్టో
- కానీ 10 శాతం కూడా అమలు చేయలేదు

- గ్రామాల్లో జన్మభూమి కమిటీల మాఫియా ముఠాలు. ప్రతి పనికి లంచం
- ఇవాళ ఇంటి గడప వద్దకే ప్రభుత్వ పథకాలు
- పూర్తి పారదర్శకత. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు
- సీఎం శ్రీ వైయస్ జగన్ వెల్లడి.

**సీఎం ప్రసంగం–పాయింట్స్:**

– ఈరోజుకు మన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం. ఇవాళ రైతులతో గడపడం, వారికి కేటాయించడం ఎంతో ఆనందంగా ఉంది.

– 10641 రైతు భరోసా కేంద్రాలు, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామీణ ప్రాంతంలో, ఎక్కడైతే వ్యవసాయం జరుగుతుందో అక్కడ ఏర్పాటయ్యాయి.

– నిజంగా ఇది ఒక విప్లవాత్మక మార్పు దీంతో రాబోతున్నది. ముఖ్యంగా రైతుల జీవితాల్లో.

– అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో రైతు పక్షపాత ప్రభుత్వం అని చెప్పాను.

– తొలి ఏడాదిలోనే రైతు భరోసా–పీఎం కిసాన్ పథకం తీసుకువచ్చాం. దాదాపు దాదాపు రూ.10,200 కోట్లు, దాదాపు 49 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో వేశాం.

– పెట్టుబడి ఖర్చు తగ్గాలి. ఆ తర్వాత రైతుకు ఏదైనా విపత్తు వస్తే ఆదుకోవాలి. ఆ తర్వాత పంటలకు గిట్టుబాటు ధర రావాలి.

– ఆ దిశలోనే రైతు భరోసా కేంద్రాలు. వాటి ద్వారా విత్తనం మొదలు పంట అమ్మకం వరకు గ్రామాల్లో రైతులకు అడుగడుగునా గ్రామాల్లో తోడు.

## నిజాయితీ—చిత్తశుద్ధి:

— ఈ ఏడాది పాలన చిత్తశుద్ధి, నిజాయితీ, నిబద్ధతో జరిగిందని నిజాయితీగా చెబుతాను.

— నా రాజకీయ జీవితం 11 ఏళ్లు. 2009లో ఎంపీగా ఎన్నికయ్యాను. కోట్ల మందిని కలిసి ఉంటాను. రాష్ట్రం నలుమూలల ప్రతి ప్రాంత సమస్యలను తెలుసుకునేందుకు అడుగులు వేశాను.

— 3648 కి.మీ పాదయాత్ర. ప్రతి జిల్లాలో తిరిగాను. నా రాజకీయ జీవితంలో దాదాపు ప్రతి గ్రామాన్ని సందర్శించి ఉంటాను.

— 11 ఏళ్ల రాజకీయ జీవితంలో అక్కా చెల్లెమ్మలను, వారి బాధలు, సమస్యలు చూశాను. గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను చూశాను.

— వారి కన్నీరు తుడవడం, వారి జీవితాలు మార్చాలన్న ఆలోచనతో చర్యలు.

పేదరికం నుంచి కుటుంబాలు బయట పడాలి. వారు అప్పులపాలు కావొద్దు అని భావించాను.

## మేనిఫెస్టో:

— వీటన్నింటికీ సమాధానంగా మేనిఫెస్టో తీసుకువచ్చా.

— అప్పుడు కూడా కులం, మతం, రాజకీయం చూడకుండా, నాకు ఓటు వేయకపోయినా సరే, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందాలని తలంచాను.

— ప్రజలకు నవరత్నాలు తీసుకుపోతే వారి జీవితాలు బాగుపడతాయని నమ్మాను.

— ఏడాది కాలంలోనే దాదాపు 90 శాతం హామీలు నెరవేర్చానని గర్వంగా చెబుతున్నా.

## మరోసారి ప్రమాణం:

— అవ్వాతాతల మీద గుండెల మీద ప్రేమతో, అక్కా చెల్లెమ్మల మీద మమకారంతో, రైతుల పట్ల బాధ్యతతో, అట్టడుగు వర్గాల పట్ల అభిమానంతో, మీ పిల్లల భవిష్యత్తు పట్ల దూరదృష్టితో, మీ అందరి ఆరోగ్యం పట్ల శ్రద్ధతో, మీరు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించి, ఈ 6 కోట్ల ఆంధ్రప్రదేశ్ సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకున్నానని వైయస్ జగన్ అను నేను.. ఏడాది కాలంగా మీ కుటుంబ సభ్యుడిగా, మీ ముఖ్యమంత్రిగా నేను చేసిన ప్రమాణాన్ని, ఇచ్చిన మాటను తూచ తప్పకుండా అమలు చేస్తున్నాను అని, దైవసాక్షిగా, ప్రజలసాక్షిగా మరోసారి స్పష్టం చేస్తున్నాను అని చెప్పి తెలియజేస్తున్నాను.

## హామీల అమలు:

— కేవలం ఏడాది కాలంలోనే 90 శాతం వాగ్దానాల అమలు దిశలో అడుగులు వేశాం.

— మొత్తం హామీలు 129 అయితే, వాటిలో అమలైనవి 77. డేట్లు ఇచ్చి సిద్ధంగా ఉన్నవి మరో 36. అంటే 90 శాతం వాగ్ధానాలు దాదాపు అమలు. ఇంకా అమలుకు సిద్ధం.

— ఇంకా మిగిలి ఉన్నవి కేవలం 16 హామీలు మాత్రమే. అవి కూడా అమలుకు పరుగులు పెట్టిస్తాను.

— మేనిఫెస్టోలో లేకపోయినా ప్రజల అవసరాల కోసం చేసినవి మరో 40 ఉన్నాయి.

— ఇది తొలి ఏడాది నేను పెడుతున్న సంతకం. రాబోయే రోజుల్లో గ్రామ వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి పంపిస్తాం.

**పథకాలు—లబ్ధిదారులు:**

— ఈ ఏడాదిలో ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు 3,58 కోట్ల మంది, వారికి రూ.40,627 కోట్లు ఖాతాల్లో జమ.

— పెన్షన్ కోసం నెలకు రూ.1500 కోట్లు ఖర్చు. గతంలో రూ.400 కోట్లు మాత్రమే. గతంలో పెన్షన్ రూ.1000 కాగా ఇప్పుడు రూ.2250 ఇస్తున్నాం.

— ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.686 కోట్ల బకాయిల చెల్లింపు. ఇంకా ఆరోగ్య ఆసరా అని కొత్త పథకం, కార్యక్రమం.

— విద్యాదీవెన, వసతి దీవెన. పిల్లల చదువులకు భరోసా. కంటి వెలుగు. నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, లా నేస్తం, గోరుముద్ద, అక్కా చెల్లెమ్మలకు సున్నా వడ్డీ రుణాలు.

— మొత్తం రూ.40,627 కోట్లు నగదు బదిలీ ద్వారా ఖాతాల్లో జమ. 3,58 కోట్ల మందికి లాభం

**ఎవరెవరికి ఎంతెంత?**

— 1.78 కోట్ల మంది బీసీలు. రూ.19,309 కోట్లు.

— 61.28 లక్షల ఎస్సీలు రూ.6500 కోట్లు ఖర్చు

— 18.40 లక్షల ఎస్టీలకు రూ.2136 కోట్లు ఖర్చు

— 19,05 లక్షల మైనారిటీ సోదరులు, అక్కాచెల్లెమ్మలకు రూ.1722 కోట్లు

— 77.84 లక్షల ఇతరులకు రూ.10,768 కోట్లు.

— వీటిలో సంతృప్తి ఇచ్చేది ఏమిటంటే, ఎక్కడా అవినీతికి తావు లేదు. నిధుల మళ్లింపు లేదు.

— అదే విధంగా బ్యాంకులు ఆ మొత్తం లబ్ధిదారుల పాత బాకీల కింద జమ చేసుకోకుండా చర్యలు తీసుకున్నాం.

**గత ప్రభుత్వంలో బకాయిలు:**

— రూ.39 వేల కోట్లు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలు. అసలు ప్రభుత్వం అంటే అదేనా?

— రూ.2.60 కోట్ల అప్పులు. వాటి వడ్డీ. విద్యుత్ సంస్థలకు పెట్టిన బకాయిలు మరో రూ.20 వేల కోట్లు.

**ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా!:**

— వీటన్నింటికి తోడు కోవిడ్–19. అయినా ఎక్కడా ఏ పథకం ఆపలేదు. చిరునవ్వుతో పని చేశాం.

— ఈ ఏడాది కాలంలో ఏ మార్పు జరిగిందన్నది మీ మనస్సాక్షిని ఒక్కసారి అడగండి.

**గత పాలనకు, ఈ పాలనకు మధ్య తేడా..**

— మేనిఫెస్టోలో 650కి పైగా వాగ్దానాలు. పేజీల కొద్దీ ఆ మేనిఫెస్టో.

— కానీ 10 శాతం కూడా అమలు చేయలేదు.

— కానీ గత ఏడాది ఎన్ని కష్టాలు వచ్చినా ఎక్కడా ఆగలేదు. దాదాపు 90 శాతం హామీలు అమలు చేశాం.

— గత ప్రభుత్వ హయాంలో గ్రామం మొదలు రాజధాని వరకు అన్నీ తన మనుషుల చేతుల్లోనే ఉండాలన్న ఆరాటం.

— జన్మభూమి కమిటీలు మొదలు రాజధాని భూముల వరకు తన మనుషులు, తన కనుసన్నల్లోనే ఉండాలన్న ఆరాటం.

**అర్థం లేని వాదన:**

— రాజధాని ప్రాంతంలో పేదలకు భూములు ఇస్తామంటే, డెమొగ్రఫిక్ బ్యాలెన్స్ (సామాజిక సమతుల్యం) దెబ్బ తింటుందని కోర్టులో వాదించారు.

— భూములు సేకరిస్తుంటే కోర్టుకు వెళ్లిన విపక్షాలను చూశాం. కానీ ఇక్కడ ఉన్న భూములు ఇస్తుంటే కూడా కోర్టుకు వెళ్లి అడ్డుకుంటున్నారు.

— ఒక పద్ధతి ప్రకారం స్కూళ్లు, డైరీలు, పరిశ్రమలు మూసేశారు.

— కానీ ఈరోజు వాటిని ఎలా నిలబెట్టాలన్న ఆరాటం. పేదలకు మేలు చేయాలన్న తపన మాది.

— గతంలో ఏ పని కావాలన్నా జన్మభూమి కమిటీల మాఫియా ముఠాల సంతకాలు కావాలి.

— కానీ ఇవాళ శాచురేషన్ పద్ధతిలో, ఎవరి ప్రమేయం, సిఫార్సు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి, గత ఎన్నికల్లో మాకు ఓటు వేయని వారైనా సరే, ఇంటి తలుపు తట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాం.

**గతంలో ప్రతి పనికి లంచం..:**

— రేషన్ కార్డు కావాలంటే రూ.500 లంచం, పెన్షన్ కావాలంటే మూడు నెలల పెన్షన్ అంటే రూ.3 వేల లంచం, బీమా కావాలంటే రూ.20 వేల లంచం, బాత్‌రూమ్ కావాలంటే రూ.2 వేల లంచం, ఇల్లు కావాలంటే రూ.15 వేల లంచం.

— అలా లంచం లేనిదే, సిఫార్సు లేనిదే పని జరిగే పరిస్థితి గతంలో ఉండేది.

**మరి ఇవాళ:**

— కానీ ఇవాళ ఏ ఒక్కరికి కూడా పైసా లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, పథకాలు నేరుగా ఇంటికి వస్తున్నాయి.

— ప్రయోజనాలు నేరుగా బ్యాంక్ ఖాతాలో జమ అవుతున్నాయి. ఇదీ తేడా

— గతంలో పెన్షన్ కావాలన్నా, బియ్యం కార్డు కావాలన్నా, ఇన్‌కమ్ సర్టిఫికెట్ కావాలన్నా, క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలన్నా, పట్టాదారు పాసు పుస్తకం కావాలన్నా, ప్రభుత్వ పథకాలు కావాలన్నా, డెత్ సర్టిఫికెట్ కావాలన్నా.. ఇంకా ఏ పని కావాలన్నా  చెప్పులు అరిగేలా తిరగాలి. చేతులు తడపాలి.

**నో దళారి. నో వివక్ష:**

— కానీ ఇవాళ మీ కళ్ల ముందు, మీ ఇంటి ముందే గ్రామ సచివాలయాలు కనిపిస్తున్నాయి.

— వాటిలో డెడ్‌లైన్ పెట్టి మరీ 540 రకాల సేవలు అందిస్తున్నారు. నో దళారి. నో లంచం. నో వివక్ష.

— ఏ పథకం వచ్చిందో గతంలో తెలిసేది కాదు. దరఖాస్తు వివరాలు కూడా తెలిసేవి కావు.

— కానీ ఇప్పుడు ఎలాంటి దాపరికాలు లేవు. అంతా పారదర్శకం. దరఖాస్తు మొదలు, లబ్ధిదారుల జాబితా వరకు గ్రామ సచివాలయాల్లో ప్రదర్శన.

అర్హత ఉన్నా రాకపోతే ఏం చేయాలన్నది కూడా బోర్డుపై ప్రదర్శన.

— గతంలో పెన్షన్ కోసం వెళితే, మీరు ఏ పార్టీ వారని అడిగేవారు.

— పెన్షన్ కోసం లంచం ఇవ్వాల్సి వచ్చేది. అది ఒక నరకం. ఎప్పుడు ఇస్తారో తెలియదు.

**తెల్లవారక ముందే!:**

— కానీ ఇప్పుడు ఒకటో తారీఖున.. అది పండగ అయినా, ఆదివారం అయినా సరే తెల్లవారుజామునే ఇంటికి వెళ్లి అవ్వాతాతలకు వలంటీర్లు పెన్షన్ ఇస్తున్నారు.

— వారు చిరునవ్వుతో పని చేస్తున్నారు. సూర్య భగవానుడు రాక ముందే ఇంటింటికి వెళ్లి పెన్షన్ ఇస్తున్నారు.

— గతంలో ఏ పని కోసం వెళ్లినా మీరు ఏ పార్టీ వారని అడిగేవారు.

— కానీ ఇవాళ నాకు ఓటు వేయని వారికి కూడా గౌరవం ఇస్తూ, అర్హత ఉంటే పథకంలో ప్రయోజనం కల్పిస్తున్నాం.

— గతంలో స్కూళ్లు దారుణంగా ఉండేవి. బాత్‌రూమ్‌లు ఉండేవి కావు. ఉన్నా నీళ్లుండేవి కావు. దాంతో ఆడపిల్లలు స్కూల్ మానేసేవారు.

— మధ్యాహ్న భోజన పథకంలో నెలల తరబడి బిల్లులు పెండింగ్. ఆయాలకు ఇచ్చే రూ.1000 గౌరవ వేతనం కూడా ఇచ్చే వారు కాదు.

**ఇప్పటి పరిస్థితి:**

— కానీ ఇవాళ చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి స్కూల్‌లో 9 రకాల సదుపాయాలు. గ్రామంలోనే మార్పు దిశగా అడుగులు.

— పిల్లల మ«ధ్యాహ్న భోజనంలో చక్కటి మెనూ. పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ, రోజుకొక మెనూ.

— సరుకుల బిల్లుల ఆలస్యం కాకుండా గ్రీన్‌ఛానల్‌లో పెట్టడమే కాకుండా, ఆయాల గౌరవ వేతనం రూ.3 వేలకు పెంచాం.

**ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలపై నియంత్రణ:**

— ఇంతకు ముందు ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు, ఇతర విద్యా సంస్థలపై నియంత్రణ లేదు.

— వాటిలో ఎందరు పిల్లలు. వారికి ఎందరు టీచర్లు ఉండాలి. ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారు. మరి సౌకర్యాలు ఉన్నాయా? లేదా? అని ఎవరూ పట్టించుకున్న పరిస్థితి లేదు.

— గవర్నమెంటు స్కూళ్లను నీరు గార్చి, పిల్లలు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లేలా ప్రోత్సహించే వారు.

— ఇంగ్లిష్ మీడియమ్‌కు ప్రైవేటు స్కూళ్లకు వెళ్లక తప్పని పరిస్థితి.

ఫీజు రీయింబర్స్‌మెంట్ సక్రమంగా లేక పిల్లలు ఆత్మహత్య చేసుకున్నారు.

– కానీ ఇవాళ రెండు రెగ్యులేటరీ సంస్థలు. స్కూళ్లు, కాలేజీలకు వేర్వేరుగా. ఆ విధంగా ప్రైవేటు స్కూళ్లు, కాలే  లపైనా నియంత్రణ.

**ఆరోగ్యశ్రీ:**

– ఆరోగ్యశ్రీలో నెట్‌వర్క్ ఆస్పత్రులకు నెలల తరబడి బిల్లులు చెల్లించలేదు.

– క్యాన్సర్ వ్యాధికి చికిత్స చేయలేదు. 108 సర్వీసులు పని చేయలేదు.

– రూ.686 కోట్ల బకాయిలు నెట్‌వర్క్ ఆస్పత్రులకు చెల్లించి, ఒక్క రూపాయి కూడా బకాయి లేకుండా చేశాం. దీంతో అవి చక్కటి చికిత్స చేస్తున్నాయి.

– 132 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలతో సహా ఆరోగ్యశ్రీలో చికిత్స. 1200 రకాల వ్యాధులకు.

– ప.గో. జిల్లాలో 2 వేల వ్యాధులకు చికిత్స. పైలట్ ప్రాజెక్టు.

– జూలై 1న ఒకేసారి 1060 అంబులెన్సులు విజయవాడ బెంజ్ సర్కిల్‌లో లాంఛింగ్.

– తలసేమియా, సికిల్‌సెల్, పక్షవాతం వంటి వ్యాధులు వచ్చిన వారికి రూ.10 వేల పెన్షన్ ఇంటికే వెళ్లి ఇస్తున్నాం.

– గతంలో గవర్నమెంటు ఆస్పత్రుల్లో కేవలం 230 రకాల మందులు ఉంటే, ఇప్పుడు 500 రకాల మందులు. డబ్ల్యూహెచ్ఓ, జీఎంపీ ప్రమాణాలతో మందులు.

– నాడు–నేడులో ఆస్పత్రుల రూపురేఖలు రూ.16 వేల కోట్లకు పైగా వ్యయంతో మార్చబోతున్నాం.

**రైతుల సంక్షేమం:**

— గతంలో రైతుల రుణమాఫీ అని మోసం. రూ.87,612 కోట్లకు గానూ, 5 ఏళ్లలో కనీసం రూ.15 వేల కోట్లు కూడా ఇవ్వలేదు. సున్నా వడ్డీ రుణం లేదు.

— కానీ ఏడాది తిరగక ముందే రూ.10,200 కోట్లు రైతుల ఖాతాల్లో.

— సున్నా వడ్డీ పథకం అమలు.

— రేపు జులైలో రూ.2 వేల కోట్లు ఆ వడ్డీ కింద ఇవ్వబోతున్నాం.

— తొలిసారిగా కౌలు రైతులను కూడా ఆదుకుంటున్నాం.

— గతంలో కల్తీ విత్తనాలు, పురుగు మందులు అన్నీ టీడీపీకి చెందిన వారే సరఫరా చేశారు. మరి వారిపై చర్య ఎలా తీసుకుంటారు?

— కానీ ఇవాళ గవర్నమెంటు క్వాలిటీ మార్కు వేసి వాటిని సరఫరా చేస్తోంది. 18వ తేదీ నుంచి విత్తనాలు సరఫరా చేస్తున్నాం.

— ఎవరికి ఇబ్బంది కలగకుండా స్లిప్‌లు, టైమ్‌లు ఇచ్చి మరీ పంపిణీ చేస్తున్నారు.

— గతంలో తమ పార్టీ నాయకులకే ప్రాసెసింగ్ యూనిట్లు. కంపెనీలు. ఒకటి గల్లా. మరొకటి శ్రీని ఫుడ్స్.

**మార్కెట్‌లో పంటల కొనుగోలు:**

— కానీ ఈ ఏడాదిలో రూ.2200 కోట్లతో రైతులు ఇబ్బంది పడకుండా మార్కెట్ ఇంటర్‌వెన్షన్.

— టమోటా, ఉల్లి, మొక్కజొన్న, అరటి, బత్తాయిలు, బొప్పాసుకాయలు కొంటున్నాం.

— గతంలో పోలీసులతో బండ చాకిరీ చేయించుకునేవారు. వారి కుటుంబాల గురించి ఆలోచించలేదు. కానీ ఇప్పుడు వారికి వీక్ ఆఫ్.

— గ్రామస్థాయిలో పోలీసు వ్యవస్థ. గ్రామ సచివాలయాల్లో పోలీసు

— మద్యం విచ్చలవిడి విక్రయాలు. దాదాపు 43 వేల బెల్టు షాపులు.

— మద్యం షాపులకు అనుబంధంగా పర్మిట్ రూమ్‌లు. దీంతో అక్కాచెల్లెమ్మలు ఇబ్బంది పడ్డారు. టైమ్ లేకుండా మద్యం అమ్మకాలు.

— కానీ ఇవాళ 43 వేల బెల్టు షాపులు రద్దు. 33 శాతం దుకాణాలు తగ్గింపు.

— ప్రభుత్వమే స్వయంగా అమ్మకం. అది కూడా 11 నుంచి రాత్రి 8 వరకు మాత్రమే అమ్ముతున్నాం. «

— ధరలు పెంచడం వల్ల బీర్ల అమ్మకాలు 24 శాతం తగ్గాయి.

— గతంలో వారానికి 5 నుంచి 6 బాటిళ్ల మద్యం తాగితే ఇప్పుడు 2 మాత్రమే తాగుతున్నారు.

— బీసీలపై ప్రేమ లేదు. సామాజిక న్యాయం అసలే లేదు. కానీ ఇవాళ ఫ్రీ చదువు. ఇంగ్లిష్ మీడియమ్.

**సామాజిక న్యాయం పాటించాం:**

— సామాజిక న్యాయం. మంత్రివర్గంలో 60 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉన్నారు. 5 గురు డిప్యూటీ సీఎంలలో వారు ఉన్నారు. స్పీకర్ బీసీ.

— గ్రామ సచివాలయ ఉద్యోగాలలో 82.5 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారు.

— నామినేటెడ్ పదవులు, నామినేషన్ విధానంలో ఇచ్చే పనుల్లో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు. వాటిలో 50 శాతం మహిళలు.

— విజయవాడ దుర్గ గుడి పాలక మండలిలలో తొలిసారిగా బీసీలకు తగిన ప్రాధాన్యం. కృష్ణా ఏఎంసీలో కూడా వారికే స్థానం.

— ఎస్సీలకు మూడు వేర్వేరు కమిషన్లు. మాల, మాదిగ, రెల్లి కులాలకు కమిషన్లు.

— శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్.

**ఇళ్ల స్థలాల పట్టాలు:**

— రూ.6 వేల కోట్లకు పైగా ఖర్చు చేసి, అర్హత ఉన్న ప్రతి నిరుపేదకు ఇంటి స్థలం. నాన్నగారి జయంతి రోజున దాదాపు 29 లక్షల ఇళ్లస్థలాల పట్టాల పంపిణీ.

— మగ్గం ఉన్న ప్రతి నేతన్న కుటుంబానికి రూ.24 వేల సహాయం.

— మత్స్యకారులకు చేపలవేటపై నిషేధ సమయంలో రూ.10 వేల సహాయం.

— ఆటో డ్రైవర్లు, నాయీ బ్రాహ్మణులు, రజకులు ఇబ్బంది పడకుండా సహాయం.

**రివర్స్ టెండరింగ్:**

— గతంలో అవినీతిలో నెంబర్ వన్ స్థానం. ఇప్పుడు ఆ పనులు క్యాన్సల్ చేసి, రివర్స్ టెండరింగ్ విధానంలో దాదాపు రూ.2200 కోట్లు ఆదా చేశాం.

— మరి ఆరోజు ఆ మొత్తం ఎందుకు తగగలేదు.

— అవినీతికి తావు లేకుండా జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు.